క్లుప్తంగా

భూ భారతి రెవెన్యూ సదస్సులు

భూత్పూర్: మున్సిపాలిటీలోని గోప్లాపూర్, మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కిషన్ తెలిపారు. గ్రామ ప్రజలు భూ సమస్యలపై పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సిందూర్ వరసిద్ధి వినాయక ప్రతిష్ఠ

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని అయోధ్యనగర్‌లో సిందూర్ వరసిద్ధి వినాయక ప్రతిష్ఠ ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గణపతిపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన, అఖండ దీపస్థాపన, యాగశాల ప్రవేశం, అవాహిత, దేవతపూజలు, అగ్ని ప్రతిష్ఠాపన, ప్రదోషపూజ, జలాధివాసం నిర్వహించారు. వేడుకలకు భక్తులు హాజరయ్యారు.

అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు



నవాబుపేట: అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేరుస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం తెలిపారు. సోమవారం మండలంలోని పల్లెగడ్డలో మండల అధికారులతో కలిసి ఆయన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తులసీరాంనాయక్, ఎంపీడీఓ జయరాంనాయక్, ఈఓపీఆర్డీ భద్రునాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

మహమ్మదాబాద్: గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేఎస్ నారాయణ తెలిపారు. మండలంలోని గదిర్యాల, వెంకట్‌రెడ్డిపల్లి, పలు గ్రామాలలో ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

మిడ్జిల్: మండలంలో పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను ఎంపీడీఓ కార్యాలయం దగ్గర లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీడీఓ గీతాంజలి మాట్లాడారు. 45 రోజులలో పనులు ప్రారంభించాలని, లేనియెడల అనుమతులు రద్దు చేస్తామన్నారు.

నాసిరకం నారు విక్రయిస్తే చర్యలు



జడ్చర్ల: నర్సరీల నుంచి నాసిరకం నారును రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి వేణుగోపాల్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని గంగాపూర్ గ్రామ శివారులోని మూడు నర్సరీలను ఆకస్మిక తనిఖీ చేశారు. కూరగాయలు, పండ్లు, పూల మొక్కలను ఉత్పత్తి చేసే నర్సరీలకు ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కేవలం రూ.వేయి రుసుం చెల్లించి అనుమతి పొందవచ్చన్నారు. మలి విడత తనిఖీ సమయంలో అనుమతులు చూపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. లేని ఎడల చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట జడ్చర్ల నియోజకవర్గం ఉద్యానవన అధికారి మహేందర్, తదితరులు ఉన్నారు.

రశీదులతో మోసం

నవాబుపేట: పదవిపోయినా పంచాయతీ పేరుతో రశీదులను అందించి మోసం చేస్తున్న విషయాన్ని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రాపోలు యశోధ తన పదవి ముగిసినా దేపల్లి పంచాయతీ పేరుతో రశీదులను మహ్మద్‌కు పశువుల విక్రయానికి ఇచ్చింది. రశీదులు అక్రమంగా వాడకంపై గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. బక్రీద్ సందర్భంగా పశువుల విక్రయానికి మాజీ ఉపసర్పంచ్ రశీదు ఇచ్చారని పంచాయతీ అధికారికి వివరించాడు. కార్యదర్శి హఫీజ్ మునవర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

బీఆర్ఎస్ పోరాటంతోనే తెలంగాణ స్వరాష్ట్రం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ 14 ఏళ్ల అలుపెరుగని పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారం అయిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ రాజేశ్వర్‌గౌడ్, నాయకులు వెంకన్న, నర్సింహులు, యాదయ్య, అంజనేయులు, శివరాజు పాల్గొన్నారు.



దేవరకద్ర తహసీల్దార్ కార్యాలయం వద్ద..



కోయిల్‌కొండ ఇబ్రహీంనగర్‌లో..



మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు



భూత్పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



జడ్చర్లలో క్యాంపు కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



పీయూలో మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

- ఘనంగా 12వ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆవిష్కరణ

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణ రాష్ట్రం 12వ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. వివిధ పార్టీల కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. మహబూబ్‌నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కరుణశ్రీ, అర్బన్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఘన్సీరామ్, రూరల్ తహశీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ జాతీయ పతకాలను ఎగుర వేశారు.

- జెడ్పీ కార్యాలయంపై జాతీయ జెండాను జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు.
- టీఎన్‌జీఓ భవన్ ముందు జాతీయ జెండాను టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి ఆవిష్కరించారు. కీలకమని, 42 రోజుల పాటు సకల జనుల సమ్మెను చేసిన చరిత్ర ఉద్యోగులదన్నారు.
- జడ్చర్లలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నర్సింగ్‌రావు, పోలీస్ స్టేషన్‌లో సీఐ కమలాకర్, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ పుష్పలత, మార్కెట్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన నివాసం వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ కోసం ఆత్మార్పణం చేసిన శ్రీకాంతచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- నవాబుపేట ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ యార్డు, రైతు వేదికలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల చెంత మువ్వన్నెల జండాలను ఎగురవేశారు. పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు, తహసీల్దార్ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ లింగం, ఎస్ఐ విక్రమ్, ఎంపీడీఓ జయరాంనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి ఉన్నారు.
- భూత్పూర్ మున్సిపల్ కార్యాయలం ఎదుట దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాయలం ఎదుట తహసీల్దార్ కిషన్, ఎంపీడీఓ కార్యాయలం ఎదుట ఎంపీడీఓ ప్రభాకర్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు.
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జెండాను ఎగుర వేశారు.
- అడ్డాకుల, మూసాపేట మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్లు రాజునాయక్, శేఖర్, ఎంపీడీఓలు కృష్ణయ్య, శ్రీనివాస్, ఎస్ఐలు ఎం.శ్రీనివాస్, ఎం.వేణు పాల్గొన్నారు.
- ఎంతో మంది యువత త్యాగాలు చేయడం వల్ల తెలంగాణ సిద్ధించిందని పీయూ వీసీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు పీయూలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- కోయిల్‌కొండ మండల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, టీచర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- మహమ్మదాబాద్ తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆస్పత్రి, బీడీఓ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.
- మిడ్జిల్ తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ గీతాంజలి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు జెండాను ఆవిష్కరించారు.
- రాజాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాధాకృష్ణ, రైతువేదిక వద్ద వ్యవసాయశాఖ అధికారి ప్రదీప్‌గౌడ్ జెండాలను ఆవిష్కరించారు.
- దేవరకద్రలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఓ రాజేందర్ అగర్వాల్, ఎంఈఓ బలరాం, వైద్యాధికారి శరత్, ఈఓ సీత్యానాయక్, ఎస్ఐ నాగన్న, మార్కెట్ చైర్మన్ కతలప్ప జాతీయ జెండాలు ఆవిష్కరించారు.
- చిన్నచింతకుంట తహసీల్దార్ సి.ఎల్లయ్య, ఎంపీడీఓ సురేందర్ రెడ్డి, ఎస్ఐ రామ్‌లాల్‌నాయక్, ఏఓ రాజేష్ ఖన్నా, ఏపీఎం విష్ణుచారిలు కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారు.



జెడ్పీ కార్యాలయంలో..



అమరవీరులకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులు



దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయంలో..



మిడ్జిల్ ఎంపీడీఓ కార్యాలయంలో..

పోచమ్మ దీవెనలు ఉండాలి

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి



కోయిల్‌కొండ: పోచమ్మ దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు జి.రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

బీమా చెక్కుల పంపిణీ

రాజాపూర్: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు సోమవారం ప్రమాద బీమా చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన రాజశేఖర్ విద్యుదాఘాతంతో మృతి చెందడంతో రూ.5 లక్షల చెక్కును అతని భార్య స్వాతికి జడ్చర్ల ఎమ్మెల్యే అందజేశారు. ఏడీ నవీన్ కుమార్, నాయకులు ఉన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు

అడ్డాకుల: ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిన తన భర్త కనిపించడం లేదని భార్య ఫిర్యాదు చేసిన సంఘటన అడ్డాకుల మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఎం.శ్రీనివాస్ కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్టకు చెందిన కర్నె ఈదన్న(36) కుటుంబంతో గౌరిదేవిపల్లికి వలస వెళ్లి జీవనం సాగించేవాడు. అయితే అప్పుడప్పుడు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయి మళ్లీ ఇంటికి వచ్చేవాడు. గత నెల 20న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. నెల రోజులు దాటినా భర్త ఇంటికి రాకపోవడంతో ఈదన్న భార్య రాజేశ్వరి సోమవారం ఠాణాలో ఫిర్యాదు చేసింది. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ ఉద్యమ కాలంలో సకల జనుల సమ్మెలో పోలీసులు 27 మంది ఉద్యోగ ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని టీఎన్‌జీఓ జిల్లా కార్యదర్శి చంద్రనాయక్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం సమర్పించారు. మంత్రి స్పందిస్తూ వెంటనే సీఎంతో సంప్రదించి కేసు రద్దు చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాధితులు ఉద్యమ నాయకులు చంద్రా కాంత్ రెడ్డి, బాల రాజు, శివ రత్నమ్మ, సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై వరిధాన్యం పరిశీలించిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..



మొలకెత్తిన వరిధాన్యంను తహసీల్దార్ రాధాకృష్ణకు చూయిస్తున్న రైతులు

రాజాపూర్: అన్నదాత పండించిన వరిధాన్యానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు గత నెలరోజుల నుంచి రోడ్లపైనే వరి ధాన్యం కుప్పలు పోయడంతో ఇటీవల కురిసిన వర్షానికి వరి ధాన్యం మొలకలు రావడంతో సోమవారం 'సాక్షి'లో 'రోడ్లపైనే వరిధాన్యం మొలకలు' అనే శీర్షికతో ప్రచురితమైంది. సోమవారం జయింట్ కలెక్టర్ మోహన్‌రావ్ స్పందించి రాజాపూర్ తహసీల్దార్ రాధాకృష్ణకు 'సాక్షి'లో వచ్చిన కథనాన్ని వాట్సప్‌లో సెండ్ చేశారు. పోలేపల్లి సెజ్‌రోడ్లపై ఉన్న వరి ధాన్యం కుప్పలను రాజాపూర్ తహసీల్దార్ రాధాకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ భారతి, ఆర్ఐ మంజుల, మండల వ్యవసాయశాఖ అధికారి ప్రదీప్‌గౌడ్, ఏఈఓ శ్రీనివాస్‌లు సెజ్‌లో రైతుల ధాన్యం కుప్పలను పరిశీలించారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో రాజాపూర్ మండల కేంద్రంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రం సిబ్బందిని అక్కడికి పిలిచి వెంటనే అక్కడున్న రైతుల ధాన్యంను వేయింగ్ చేయించి రైస్‌మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు వరి నారుపోసుకునే సమయంలో కాకుండా ఆలస్యంగా నాటారని, అందుకు కోతకూడా ఆలస్యంగా వచ్చిందని, ఇకముందు సకాలంలో వరినాటుకోవాలని వ్యవసాయశాఖ అధికారి ప్రదీప్‌గౌడ్ రైతులకు సూచించారు. తక్షణం రెండు లారీలను తెప్పించి ఇక్కడ ఉన్న ధాన్యం కొనుగోలు చేసి సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ రాధాకృష్ణ డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం సిబ్బందికి సూచించారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ కిష్టారం మల్లేష్‌గౌడ్, రాయపల్లి రైతులు డీ.లింగం, నాగులు, వెంకటేష్, వెంకట్‌రాములుగౌడ్, నందేష్, రాజుగౌడ్, తదితరులు ఉన్నారు.

రాజేంద్రప్రసాద్ సేవలు ఎనలేనివి

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లాలో క్రీడారంగానికి జి.రాజేంద్రప్రసాద్ చేసిన సేవలు ఎనలేనివని పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో సోమవారం రాజేంద్రప్రసాద్ వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా ఒలింపిక్, అథ్లెటిక్స్, సాఫ్ట్‌బాల్ క్రీడా సంఘాలకు రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించి క్రీడాభివృద్ధికి ఎంతోగానో కృషి చేశారని గుర్తుచేశారు. అనంతరం అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ పోటీల్లో గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి కురుమూర్తిగౌడ్, జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు దామోదర్‌రెడ్డి, జిల్లా యోగా సంఘం కార్యదర్శి బాలరాజయ్య, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఉపాధ్యక్షులు రాజేంద్రకుమార్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్‌లో సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎస్పీ.వెంకటేశ్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి శరత్‌చంద్ర, కృష్ణమోహన్, గజానంద్, సతీష్‌కుమార్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

బాదేపల్లి పాత బస్టాండ్ వైపు భారీ వాహనాలు

జడ్చర్ల: బాదేపల్లి పాత బస్టాండ్ వైపు భారీ వాహనాల రాకపోకలు కొనసాగడంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, సిగ్నల్‌గడ్డ రోడ్డు విస్తరణ కారణంగా భారీ వాహనాలు వెళ్లే పరిస్థితి లేదంటూ గత కొన్నిరోజులుగా ఈ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్న క్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం దీనిపై సమగ్ర వివరణ ఇచ్చారు. స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన రోడ్ మ్యాప్‌ను ప్రదర్శించి అవగాహన కల్పించారు. జడ్చర్ల మీదుగా వెళ్తున్న 167 జాతీయ రహదారికి సంబంధించి తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మొదటగా రూపొందించిన డిజైన్ పట్టణ అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా ఉండడంతో తామే మార్పులు చేయించి ప్రస్తుతం ఉన్న డిజైన్‌ను ఆమోదింపజేశామని స్పష్టం చేశారు. దీనిపై అప్పట్లో 'సాక్షి' పత్రికలో కథనాలు కూడా వచ్చాయని గుర్తు చేశారు. కానీ ఇటీవల కొందరు అవగాహన లేమితో బాదేపల్లి పాత బస్టాండ్ ప్రాంతం వైపు భారీ వాహనాలు వచ్చే పరిస్థితి లేదంటూ అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆందోళన చెందిన నేపథ్యంలో అవగాహన నిమిత్తం దీనిపై సమగ్ర వివరణ ఇస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారుల ఉన్నతాధికారులను కూడా తాము ఇటీవల కలిసి ఇందుకు సంబంధించి చర్చించామని, భారీ వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులు కూడా స్పష్టత ఇచ్చారన్నారు. మారిన డిజైన్ ప్రకారంగా రైల్వే బ్రిడ్జికి ఓ వైపు నెహ్రూ సర్కిల్, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఐల్యాండ్ వస్తుందన్నారు. పాత బస్టాండ్ వైపు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

మహబూబ్‌నగర్ రూరల్: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరామ్ తెలిపారు. మండలంలోని ఆరు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 3న తిమ్మసానిపల్లి, 4న బోయపల్లి, 5న పాలకొండ, 6న ఏనుగొండ, 9న ఎదిర రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఉంటాయని తెలిపారు. 10న మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

- మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో భూ భారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, సదస్సుల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల కోసం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈనెల 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు కొనసాగుతాయని పేర్కొన్నారు. 3న అప్పాయిపల్లి, 4న ఓబ్లాయిపల్లి, 5న కోటకదిర, 6న రామచంద్రాపూర్, మాచన్‌పల్లి, 9న కోడూర్, జన్నప్పపల్లి, 10న ధర్మాపూర్, 11న జమిస్తాపూర్, ఇప్పలపల్లి, 12న మనికొండ, 13న వెంకటాపూర్, 16న ఫతేపూర్, జైనల్లీపూర్, 17న గాజులపేట, అల్లీపూర్‌లో సదస్సులుంటాయని తహసీల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

పురపాలిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

భూత్పూర్: పురపాలిక సంఘం కార్యాలయం ఆవరణలో సోమవారం కమిషనర్ నూరుల్ నజీబ్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ప్లే కార్డులు ప్రదర్శించి ర్యాలీ చేపట్టారు. పురపాలిక సంఘం వందరోజుల కార్యాచరణతో పాటు వారం రోజుల పాటు నిర్వహించే వివిధ కార్యక్రమాలు ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్లాస్టిక్ కవర్ల వాడకం, పరిసరాల పరిశుభ్రత, రోడ్లపై చెత్తాచెదారం వేయడం, తదితర విషయాలను ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. 10 వార్డుల్లోని ప్రజలు సహకరించాలని, యువత తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని కమిషనర్ నూరుల్ నజీబ్ తెలిపారు.

ఎన్నికల్లో విజయమే లక్ష్యం

దేవరకద్ర: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి కోరారు. సోమవారం కౌకుంట్ల మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లోని వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ అన్ని స్థానాలలో భారీ మెజారిటీతో విజయం సాధించాలని దిశా నిర్దేశం చేశారు.

పేదల సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



మీనుగోనిపల్లిలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం దేవరకద్ర మండలం మీనుగోనిపల్లిలో తెలుగు విజయమ్మ కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మీనుగోనిపల్లి గ్రామానికి 82 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడమే కాక ఇంటి నిర్మాణం పూర్తి చేసిన తెలుగు విజయమ్మకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రూ.లక్ష చెక్కును అందజేశారని తెలిపారు. మరో రూ.3లక్షలు అధికారులు అందజేశారని, మిగతా రూ.లక్ష బ్యాంకు ఖాతాలో జమ అవుతాయన్నారు. ఈ ఏడాది 3500 ఇళ్లను నియోజకవర్గానికి మంజూరు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో మంజూరైన వారు తక్షణమే ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, దశల వారీగా బిల్లులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని పేదలుంటే మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష వరకు రుణం ఇస్తున్నారని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ కతలప్ప, కురుమూర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

- మీనుగోనిపల్లిలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సందర్భంగా విజయమ్మ ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమం

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ ప్రజాపాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నట్లు డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్‌కుమార్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, నాయకులు ఎస్పీ.వెంకటేశ్, సీజే బెనహర్, సిరాజ్‌ఖాద్రీ, నయీం, అజ్మత్‌అలీ, ఫయాజ్, అవేజ్, పీర్ సాధిక్, నాగరాజు, గులాం జహీర్, ఫైసల్, జగదీష్, అంజద్ పాల్గొన్నారు.

కోటమైసమ్మ బోనాల పండుగ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక ఎదిర (డివిజన్ నం.4) లోని కోట మైసమ్మకు సోమవారం మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ కె.లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా కేంద్రంలో ప్రైవేట్ స్కూళ్లలో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కచ్చితంగా ఇవ్వాలని డీఈఓ ప్రవీణ్ ప్రైవేట్ విద్యా సంస్థలను ఆదేశించారు. జర్నలిస్టులకు ఫీజు రాయితీ ఇవ్వాలని సోమవారం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ప్రైవేట్ యాజమాన్యాలను ఆదేశించారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఉత్తర్వుల కాపీని అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సమాజం కోసం పని చేసే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యా బోధన కోసం ఫీజు రాయితీ ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరేంద్రచారి మాట్లాడారు.